నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 22 జూన్ 2024 | పేజీలు 16

# కర్నూలులో భారీ వర్షం

- ఇబ్బందులు పడ్డ జనం
- రోడ్లపై నిలిచిపోయిన వర్షపు నీరు

6లో



నగరంలో వర్షం కురుస్తున్న దృశ్యం

## నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ పై

# వైసీపీ గురి

- చక్రం తిప్పుతున్న తాజా మాజీ ఎమ్మెల్యేలు
- ప్రతిపాదనలో వైసీపీ అనుయాయ సబ్ రిజిస్ట్రార్ పేరు
- వైసీపీ మాజీలకు ఆర్థిక లబ్ధి చేకూరే వ్యూహం
- జిల్లాలో సంచలనం రేపుతున్న సబ్ రిజిస్ట్రార్ వ్యవహారం



నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలపై వైసీపీ తాజా మాజీ నేతలు గురి పెట్టారు. రాష్ట్రంలో అధికార మార్పిడితో అధికారుల బదిలీలు త్వరలో జరగనున్నాయి. ఈ క్రమంలో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన నలుగురు తాజా మాజీ ఎమ్మెల్యేలు తమ అనుకూల సబ్ రిజిస్టార్‌ను నంద్యాలలో కూర్చొబెట్టేందుకు తెర వెనుక చక్రం తిప్పుతున్నారు. నంద్యాల పొరుగు నియోజకవర్గంలో సబ్ రిజస్టర్‌గా పని చేస్తున్న ఒక సామాజికవర్గ సబ్ రిజిస్టర్ పేరు మిగతా 2లో

## ప్రజల అవసరం..

# సబ్ రిజిస్ట్రార్ అవకాశం



సబ్ రిజిష్టర్‌తో వాదన చేస్తున్న దృశ్యం

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని సబ్ రిజిష్టర్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుందంటే అందుకు అతిశయం లేదని చెప్పవచ్చు. జలగలు రక్తాన్ని ఏలా పీడిస్తాయో .. అదేవిధంగా ఆదోని సబ్ రిజిష్టర్ రాజశేఖర్ ప్రజలకు పనికో రేటు కట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు.వివరాల్లోకెళ్తే .. మిగతా 2లో

- పనికోరేటు కడుతున్న వైనం..
- రిజిస్ట్రేషన్‌కు రూ.10వేలు వసూళ్లు
- లబోదిబోమంటున్న ప్రజలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

- ముందే కురిసిన వానలు..ఆశాజనకంగా పంటల సాగు
- దుక్కి దున్నేసి..విత్తు వేసేసి
- తుంగాతీరంలో పరినారల పెంపకం
- ఇప్పటికే పత్తి పంటల జోరు..కంది,మిరప వైపుకు
- చేటేస్తున్న వర్షాలు..పశ్చిమంలో కలవరం
- జలాశయాల్లో నీటిగండం..తుంగభద్రమ్మ కరుణించేనా..?



## ఏరువాక సాగాలో..

# ఖరీఫ్ కష్టాలు తీరాలో..



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఏరువాక సాగాలో అన్నో చినన్న.. కష్టమింకా తీరాలోరన్నో చిన్నన్న అన్న అలనాటి సినిమా ఆనిముత్యం మన ఖరీఫ్ రైతులకు ఎంతగానే అనందాన్న నింపుతుంది.. ఈ ఏడాది కాస్తా ముందస్తు వానలు ఊరటనిచ్చింది.. ముందస్తుగానే పలుకరించిన వానలు.. ఆశాజనకంగా పంటల సాగు జరిగిపోతూనే ఉంది.. దుక్కి దున్నెసి.. విత్తు వేసేస్తున్న అన్నదాతలకు ఖరీఫ్ కష్టాలు తీరాలని కోరుకుంటున్నారు. ఇప్పటికే పడ్డ వర్షాలకు వాణిజ్య పంటల వైపుకు రైతన్న మోగ్గుచూపి పత్తి విత్తు అయితే వేశారు. ఇక కంది, మిరుప, కొర్ర, సజ్జ పంటల వైపుకు కూడా అడుగులేస్తున్నారు. ముందు కురిసిన వానలకు వేసిన మిగతా 2లో

# శాసనసభలో ముఖ్య నేతలను కలిసిన కోట్ల



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన డోన్ ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతిలో ఉన్న రాష్ట్ర శాసనసభలో శుక్రవారం డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి పలువురు ముఖ్య నేతలను కలిశారు. శాసన సభలో శాసనసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్‌లో నాటి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ఓడించటం అంత సులభం కాదని, ఒక్క మీకే సాధ్యమైందని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని అభినందించారు. ఇందుకు ఆయన సమాధానమిస్తూ డోన్ నియోజకవర్గంలో సమిష్టి కృషితో విజయం సాధ్యమైందని వివరించారు. మిగతా 2లో

# మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఫరూక్

- ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం



ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేస్తున్న ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** మంత్రిగా ఎన్ఎండి ఫరూక్ శుక్రవారంబాధ్యతలు చేపట్టారు. అమరావతిలోని సచివాలయంలో ఆయన న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందుకు ఆయనతో నంద్యాల శాసనసభ్యునిగా శాసనసభలో మిగతా 2లో

# వ్యక్తిగత సమాజం కోసం యోగా



6లో

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

సూర్య



# ఏరువాక సాగాలో .. ఖరీఫ్ కష్టాలు తీరాలో

(మొదటి పేజి తరువాయి)

పంటలపై ఆదిలోనే వరుణ కరుణ సన్నగిల్లింది.. జిల్లా పశ్చిమ భాగంలో చాటేసిన వానలతో విత్తుసాగుకు కాస్తా బ్రేకులు పడ్డాయి.. ఎగువన కూడా వానలు లేవనేది తేటతెల్లం అవుతుంది.. తుంగభద్ర జలాశయానికి నీటిగండం తీరకుంది.. ప్రస్తుత నీటి మట్టం 5.6 టిఎంసిలు మాత్రమే కొనసాగుతున్నాయి.. గత సోమవారంకు పోటిస్తే 0.5 టిఎంసి నీటిమట్టం తగ్గిందనే చెప్పవచ్చు. 100 టిఎంసి నీటి లభ్యత ఉన్న తుంగభద్ర డ్యాం కనీసం రెండకెల టిఎంసిలకు కూడా చేరకపోవడం దిగువ రైతాంగాన్ని ఆందోళన కలిగించే అంశమనే చెప్పవచ్చు.. ఎగువన వానలు పడితేనే తుంగభద్ర నదితీరం వెంట పంటలకు అనుకూలంగా ఉంటుంది.. అంతేకాకా తుంగభద్ర దిగువ, ఎగువ కాలువలతో పాటు తెలంగాణ రైతులకు ఆర్‌డిఎస్ ఎడమకాలువ రైతులకు సాగునీరు అందేది. గురురాఘవేంద్ర పథకాలతో పాటు ఎపిఎస్ ఐడిసి ఎత్తిపోతల పథకాలు, పులికనుమ సాగునీరు అందించేందుకు అంతా ఆదారం తుంగభద్రమ్మనే అని చెప్ప వచ్చు. ప్రస్తుతం కురిసిన వర్షాలతో ఆక్కడడక్కడ వాగులు , వంకలతో వచ్చి చేరుతున్న నీటితో తుంగభద్ర తీరంలో వరి నారలు వేసుకుంటున్నారు. నాటు పడే సమయానికి తుంగభద్రమ్మ పరువళ్లు అంచులను తాకాలి అన్నదే కర్షకుని అభిమతం..

**గాజులదిన్నె ఊరట..** : ముందస్తు వర్షాలకు పొంగిన హంద్రి వంకలతో గాజులదిన్నె ప్రాజెక్టుకు వరదనీరు వచ్చి చేరింది.. జలాశయం 5 టిఎసిలు గాను దాదాపు రెండు టిఎంసిలకు వర్షపు నీరు వచ్చి చేరుకున్న నేపద్యంలో గోనెగండ్ల, కోడుమూరు, వెల్దుర్తి మండలాల్లో రైతులకు ఊరట లభించింది..

**కమ్మేస్తున్న మేగాల పైనే గంపెడు ఆశలు :** జిల్లా పచ్చిమ భాగంలో ముందస్తు వానలకు వేసుకున్న విత్తుకు మరో వారం రోజుల్లో వానలు చాలా అవసరం.. కారుమబ్బులతో కమ్మేస్తున్న మేఘాలపైనే రైతులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. కొందరు పంటలు సాగుచేస్తే.. మరీ కొందరు విత్తుసాగుకు ఎదురు చూస్తున్నారు.. ఉక్కోృతగా ఉన్నా వరుణికరుణ కావాలంటున్న అన్నదాత ఆశలపై తొలికార్తి ఎలా ప్రభావితం చేస్తుందో ..

# మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఫరూక్

(మొదటి పేజి తరువాయి)



మంత్రిగా బాధ్యతలు చేపడుతున్న ఎన్ఎండి ఫరూక్

ప్రొటెం స్పీకరం బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేశారు. 2004వరకు ఎమ్మెల్యేగా మంత్రి గా పని చేసిన ఫరూక్ అప్పటి సార్వత్రిక ఎన్నికల్లో ఓటమని చవిచూసిన విషయం పాఠకులకు విధితమే. అప్పటి నుంచి ఆయన వరుసగా 2009, 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయలేదు. 2009, 2014 ఎన్నికల్లో నంద్యాల పార్లమెంటు సభ్యునిగా పోటీ చేసి ఓడిపోయారు. తిరిగి 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఫరూక్ తన సమీప వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డిపై 12,333 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయం పాఠకులకు విధితమే. శుక్రవారం నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభ ం కావడంతో మొదటి రోజు ముందకు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మంత్రిగా తనకు కేటాయించిన బ్లాక్ నెం.3లోని ఛాంబర్ 212లో బాధ్యతలు స్వీకరించారు. అబ్దుల్ కలాం చేపట్టిన విదేశి విద్యపై ఆయన మొదటి సంతకం చేశారు.

# జొన్నగిరిలో వజ్రం లభ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో శుక్రవారం వజ్రం లభ్యమైంది. జొన్నగిరిక చెందిన ఒక రైతు తన పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండగా వజ్రం దొరికింది. ఈ వజ్రాన్ని జొన్నగిరి గ్రామానికి చెందిన ఓ వ్యాపారి రూ.28లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. ఇప్పటికే దాదాపు ఈ సంవత్సరంలో దాదాపు 40వజ్రాలుపైగా దొరికినట్లు తెలుస్తుంది.

# ప్రజల అవసరం సబ్ రిజిస్రార్ అవకాశం..

(మొదటి పేజి తరువాయి)



సబ్ రిజిష్టర్ కార్యాలయం

శుక్రవారం ఆదోని సబ్ రిజిష్టర్ కార్యాలయంలో రవి డాక్యూమెంట్ రైటర్ ఓ కుటుంబానికి చెందిన ఆస్తి పంపకాల రిజిస్ట్రేషన్ కోసం పత్రాలను అందజేశారు. మూడు సెంట్ల స్థలాన్ని కుటుంబ విభాగాలు చేసేందుకుగాను కార్యాలయ అధికారి రూ.5వేలు లంచంగా ఆశించారు. ఇవని పక్షాన తమ డాక్యూమెంటేషన్ రిజిస్ట్రేషన్ కుదరదంటూ తెగేసి చెప్పాడు. దీంతో డాక్యూమెంట్ రైటర్ ఎందుకు సాధ్యం కాదంటూ, సబ్ రిజిష్టర్‌తో వాదనకు దిగాడు. డాక్యూమెంట్ యజమాని మృతి చెందడంతో యజమాని భార్య తన పిల్లలకు ఆస్తిని పంపిణీ చేసేందుకు హక్కు లేదా అంటూ ప్రశ్నించాడు. మరణ ధృవీకరణ పత్రం, ఫ్యామిటీ మెంబరు సర్టిఫికెట్ జత చేసినప్పటికీ డాక్యూమెంట్ చేసేందుకు రూ.5వేలు ఇస్తే తప్ప చేయనని చెప్పినందుకే ఫైల్‌ను ఆపారని డాక్యూమెంట్ రైటర్ వాదన చేశారు. ఓ అధికారిగా పేద ప్రజలతో అన్ని పత్రాలు ఉన్నా, ఇలా వేలకు వేలు డబ్బులు ఆశించడం ఇదెక్కడి ఆరాచకమని సబ్ రిజిష్టర్ ముఖం చాటేసినంత పనైంది. కార్యాలయం లో ఉన్న ప్రజలు ఓ అధికారి ఇంత బహిరంగంగా లంచం అడుగుతున్నారంటేఉన్నతాధికారులు ఏంచేస్తున్నారంటూఆశ్చర్యంవ్యక్తం చేశారు. ఇక్కడితోఆగకుండా డాక్యూమెంట్ రైటర్ అధికారి బాగోతాన్ని ప్రజలకు తెలిసేలా చెప్పుకొచ్చారు. సబ్‌రిజిష్టర్‌గా రాజశేఖర్ వచ్చినప్పటి నుండి జరిగే ప్రతి రిజిష్టర్‌కు తమ ముడుపు చెల్లిస్తేతప్ప చేయడన్నారు. డాక్యూమెంట్లు సరిగా లేకపోతే రూ.10వేల నుండి రూ.లక్ష దాక చెల్లిస్తే ఏటువంటి ఫైల్ అయినా తాను చేస్తాడని చెప్పుకొ చ్చారు. మేము కూడ వేరే గత్యంతరం లేక రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారితో ఎంతో కొంత ఒప్పందం చేసి ఇప్పించాల్సిన పరిస్థితి వచ్చిందని బాధను వెలపుచ్చారు. ఇదెక్కడి అవినీతి అంటూ డాక్యూమెంట్ లబ్దిదారులు రైటర్‌తో కలిసి సబ్‌రిజిష్టర్ వాదనకు దిగి, నిబంధనల మేరకు మాతో అన్ని పత్రాలు ఉన్నా రిజిస్ట్రేషన్ ఎందుకు చేయవని సరైన కారణం చెప్పాలంటూ వాదనకు దిగడంతో అప్పుడు అధికారి సరే అయితే ఫైల్ చేస్తాలే అంటూ సర్ది చెప్పారు. అక్కడ ఉన్న ప్రజలు మాత్రం ఇలాంటి అవినీతి అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా ఎందుకు నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారంటూ విమర్శలు కురి పించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వ అధికారుల పట్ల ప్రజలు నమ్మకం కోల్పోకముందే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసు కొని ప్రజలను పీడిస్తున్నా, అధికారిని విధుల నుంచి తొలగించాలని కోరారు.

# నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్‌పై వైసీపీ గురి

(మొదటి పేజి తరువాయి)

ప్రధానంగా వినిపిస్తుంది. వైసీపీ మాజీలకు ఆర్థిక లబ్ధి చేకూర్చుకొనే వ్యూహంలో భాగంగా నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్‌శాఖపై వైసీపీ నేతలు వేగంగా పావులను కదుపుతున్నారు. నంద్యాల జిల్లాలో నంద్యాల సబ్ రిజిస్టర్ వ్యవహారం సంచలనం రేపుతోంది. సబ్ రిజిస్ట్రేషన్ శాఖను దక్కించుకొనేందుకు వైసీపీ రెండు వ్యూహాలను రచిస్తుంది. ఒక కోణం కాకపోతే మరో కోణంలో విజయం సాధిస్తామన్న వైసీపీ నేతలు వ్యూహరచన చేస్తున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది..

నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇద్దరు మహిళా సబ్ రిజిస్టర్‌లు విధులు నిర్వహిస్తున్నారు. రెండేళ్ల క్రిత ం అధికారుల బదిలీల భాగంగా నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చారు. సబ్ రిజిస్టర్-1గా సునంద, సబ్ రిజిస్టర్ -2గా వనిత విధులు నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇదే క్రమంలో జులైలో అధికారుల బదిలీలు జరగనున్నాయి. జిల్లాకు చెందిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ శాఖపై దృష్టి సారించారు. తమకు సన్నిహితుడైన ఒక సబ్ రిజిస్టర్‌ను నంద్యాలకు రప్పించేందు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం పొరుగు నియోజకవర్గంలో సబ్ రిజిస్టర్‌గా పని చేస్తున్న ఒక అధికారిని బదిలీలలో భాగంగా నంద్యాలకు తీసుకొని వచ్చేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ఇప్పటికే సదరు సబ్ రిజిస్టార్ మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో అధికారం మారడంతో టిడిపి నేతలు కోరుకొనే అధికారులు ఆయా నియోజకవర్గాల్లో కొలువు తీరుతారు. మంత్రి ఫరూక్ అనుమతి లేకపోతే నంద్యాల నియోజకవర్గానికి రావడం కష్టమని భావించిన తాజా మాజీలు తమ రాజకీయ అనుభవానికి పదును పెట్టారు. గతంలో మంత్రి ఫరూక్‌తో ఉన్న సత్ సంబంధాలు వినియోగించుకొనే ఆలోచన చేస్తున్నారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తే నంద్యాలలో పని చేస్తున్న ఇద్దరు అధికారిణిలో ఒకరిని పొరుగు నియోజకవర్గానికి మరొకరి కర్నూలు జిల్లా కేంద్రానికి పంపించాలని వైసీపీ నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. నంద్యాలలోని రెండు సబ్ రిజిస్టర్‌లలో తమకు అనుకూలమైన ఇద్దరికి పోస్టింగ్స్ ఇప్పించుకొనేందుకు ఆలోచిస్తున్నారు. ఇందుకు ఏంతైనా ఖర్చు అయితే భరించుకొనేందుకు సిద్దమవుతున్నారు. ఇదంతా నాణెనికి ఒకవైపు కనిపిస్తుంటే మరో వైపు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టే పథకం ఒకటైతే తాజా మాజీలలో ఇద్దరికి ఆర్థిక లబ్ధి కూరే పథకం మరొకటి సబ్ రిజిస్ట్రేషన్ శాఖలో జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం పని చేస్తున్న ఇద్దరు సబ్ రిజిస్టర్‌లు ప్రభుత్వ ఆదాయానికి గంటి కొట్టే పథకానికి పచ్చ జెండా ఊపకపోవడమే బదిలీ అంశాన్ని వైసీపీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలకు ఆర్థి లబ్ధి చేకూరే అంశంలో ప్రస్తుతం పని చేస్తున్న సబ్ రిజిస్టార్‌లు చొరవ తీసుకొకపోవడంతో వారిపై బదిలీ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు. ఆర్థిక లబ్ధి అంశంలో ఇద్దరు అధికారిణిలు మొగ్గు చూపకపోవడంతో పొరుగు నియోజకవర్గంలో తమ వ్యాపారాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు జరుపుకొనే ఆలోచన సైతం చేసినట్లు తెలుస్తోంది. అక్కడ రిజిస్ట్రేషన్ చేసిన ఆ పత్రాలకు నంద్యాల కార్యాలయంలో అనుమతి ఇస్తేనే అవి అమలులోకి వస్తాయి. అందుకు సైతం ఇద్దరు అధికారిణిలు అంగీకారం తెలపనట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇది ఇలా ఉంటే మరో ఇద్దరు తాజా మాజీ ఎమ్మెల్యేలు ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారిని ముందు పెట్టి మరో కోణం పథకాన్ని సైతం రచిస్తున్నారు. వివాదస్పద వ్యక్తిగా ముద్రపడిన రియల్ ఎస్టేట్ వ్యాపారితో సత్ సంబంధాలు కలిగిన తాజా మాజీలు ఇద్దరు మంత్రి ఫరూక్‌తో మాట్లాడే బాధ్యతను భుజానికి ఎత్తుకున్నట్లు తెలుస్తోంది. రెండు కోణాల్లో మంత్రి ఫరూక్‌తో మాట్లాడి ఒప్పించుకునేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే అనుమతి లేకపోతే బదిలీ కష్టమని గ్రహించిన తాజా మాజీలు ఆ వైపు చురుకుగా పావులను కదుపుతున్నారు. ప్రస్తుతం మంత్రి అమరావతిలో ఉన్నారు. అధికారుల బదిలీల జీఓ విడుద లైన తరువాత మంత్రి ఫరూక్ నంద్యాలకు వచ్చిన తరువాత నేరుగా మాట్లాడటమా! తమ సమీప బంధువు ఒకరితో రాయబారం నడపడటమా! అన్నది తేలాల్సి ఉంది.

# శాసనసభలో ముఖ్య నేతలను కలిసిన కోట్ల

(మొదటి పేజి తరువాయి)

**మా నమ్మకాన్ని నిలబెట్టారు : నారా లోకేష్ :** శాసనసభ సమావేశం ముగిసిన తర్వాత శాసనసభ బయట మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి వద్దకు విచ్చేసి అభినందనలు తెలిపారు. బుగ్గనను ఓడించాలన్న పట్టుదలతో పనిచేసి మీపై మేము పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టారని హర్షం వ్యక్తం చేశారు. అందరినీ కలుపుకొని పోరాటం చేయడం వల్లనే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొ న్నారు. ఎన్నికల ప్రచారంలో బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తీరుపై ప్రజలకు వాస్తవాలు వివరించడంలో సఫలీకృతులయ్యారనివెల్లడించారు. మీ కష్టాన్ని పార్టీ గుర్తుంచుకుంటుందని లోకేష్ కోట్లతో అన్నారు.



ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో ఎమ్మెల్యే కోట్ల

**దోన్ అభివృద్ధికి సహకరించండి :** డోన్ నియోజకవర్గంలో తాగు సాగునీటికి అనేక ఇబ్బందులు ఉన్నాయని వాటిని



మంత్రి నారా లోకేష్‌తో ఎమ్మెల్యే కోట్ల

పరిష్కరించడంలో ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అవసరమని కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనుల్లో నిధుల దుర్వినియోగం, అవినీతి భారీ ఎత్తున ఉందని వాటిపై విచారణ నిర్వహించాలని కోట్ల సూర్య కోరారు. త్వరలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన అభివృద్ధి పనుల కోసం నివేదికను సమర్పిస్తానని దానిపై సానుకూలంగా స్పందించి నిధులను విడుదల చేయాలని ఆయన చేసిన విజ్ఞప్తికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు సానుకూలంగా స్పందించారు.

## బ్యాంకింగ్ లావాదేవీలపై అవగాహన



**కోడుమూరు,మేజర్ న్యూస్:** సమాజంలో ప్రతి ఒక్కరూ బ్యాంకు లావాదేవీలపై అవగాహన ఉండాలని యస్బిఐ మేనేజర్ బి లక్ష్మీనారాయణ,ఎపిజిబి మేనేజర్ సుదర్శన్ రెడ్డి లు అన్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాపును శుక్రవారం మోడల్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా బ్యాంకు మేనేజర్లు మాట్లాడుతూ బ్యంకు అకౌంట్లు చేసుకోవాలని,వాటి ఉపయోగాలను,డబ్బులను ఎలా పొదుపు చేసుకోవాలని,ఆర్థికంగా ఎలా ఎదగాలి,ఉన్నత చదువులకోసం ఆర్థిక ప్రణాళికను సిద్దం చేసుకొని భవిశ్యత్తులో స్థిరపడే విషయాలను తెలియజేశారు. అదేవిదంగా ఆన్లైన్ లల్లో జరుగుతున్న సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ పేమెంట్స్, కేంద్ర పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజనేయులు,అశోక్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి, ఆర్బిఐ రిసోర్స్ పర్సన్ నబిరసూల్,పులికొండ,రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈర్నపాడులో దేవాలయ భూములు వేలం



ఈర్నపాడులో వేలం నిర్వహిస్తున్న దేవాదాయశాఖ అధికారులు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్న్యూస్ :** మండలంలోని ఈర్నపాడు గ్రామానికి సంబంధించిన శ్రీ ఈశ్వర చెన్నకేశవ కోదండరామస్వామి దేవస్థానానికి సంబంధించిన భూములను కౌలు వేలం నిర్వహించినట్లు ఓంకార క్షేత్ర ఈవో నాగప్రసాద్ తెలిపారు. శుక్రవారం జరిగిన వేలం పాటలలో 26 మంది రైతులు పాల్గొనగా రూ. 8,45,400 రూపాయలకు వేలాన్ని రైతు దక్కించుకున్నటుల తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే రూ. 94,200 రూపాయలు అధికంగా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయాలకు సంబంధించిన మొత్తం 42.06 ఎకరాల భూమిని ఒక సంవత్సర కాలంలతో పాటు కౌలు వేసుకోవాలని పర్యవేక్షణాధికారి రామలింగారెడ్డి సూచించారు. ఈ వేలం పాటలలో గ్రామ పెద్దలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో
## ఏరువాక పౌర్ణమి

**కర్నూలు నగరం, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏరువాక పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. నన్నూరు, తడకనపల్లె గ్రామాల్లో ఈ వేడుకలు జరిగాయి. ముందుగా ఎద్దులను ముస్తాబు చేసి గాడిపాడుకు టెంకాయ కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంబళం శ్రీనివాసరావు మాట్లాడారు. వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకరావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి అవసరమైన వాటిని సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో హేమంత్కుమార్, రఫి, వడ్డే షేక్షావలి, మాలి రామిరెడ్డి, జాఫర్, ముగన్న, రామక్రిష్ణ, క్రిష్ణ, రమేష్ పాల్గొన్నారు.




వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## జీజీహెచ్కు ఈజీసీ మిషన్ విరాళం



వైద్యపరికరాలను అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు చికాగో నియోనాటాలజిస్ట్ అడ్వకేట్ మెడికల్ గ్రూప్ ఎంపీ డాక్టర్ కొప్పర్తి రామ్మోహన్ ఈసీజీ మిషన్ను విరాళం అందజేశారు. ఆసుపత్రి లో చిన్నపిల్లల కోసం అత్యాధునిక ఈసీజీ మిషన్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జీజీహెచ్ సూపరింటెండెం ట్ డాక్టర్ ప్రభాకర్రెడ్డి, పీడియాట్రిక్ ప్రొఫె సర్ శారద, ఏఆర్ఎంఓ వెంకటరమణ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**కర్నూలు రూరల్, మేజర్న్యూస్:** కర్నూలు నగర శివారులోని బి.తాంద్రపాండు గ్రామలలో ఉన్న క్రేడో పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ యోగా ట్రైనర్ ముంతాజ్బేగం ఆధ్వర్యంలో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్రావ్యకార్తీక్, యోగా ట్రైనర్ ముంతాజ్బేగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో భాగంగా మార్చుకోవాలన్నారు. యోగాసనాలు వేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు




## సున్నిపెంట బస్టాండ్లో దారుణం
### మహిళను ఢీకొన్న బస్సు - రెండు కాళ్లు తొలగింపు



**శ్రీశైలం, మేజర్న్యూస్:** శ్రీశైలం మండల కేంద్రమైన సున్నిపెంట బస్టాండ్ లో శుక్రవారం ఉదయం దారుణమైన ఘటన చోటు చేసుకుంది. పిచ్చమ్మ అనే మహిళ తన ఇంటి వద్ద నుండి దుకాణానికి వెళుతుండగా బస్టాండ్ లో కర్నూల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు ఢీకొనింది.తక్షణమే కింద పడటంతో ఆమె కాళ్లపై నుండి బస్సు టైర్లు పోవడంతో తీవ్రంగా గాయపడింది.వెంటనే ఆ మహిళను ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ఒక కాళ్ళు ను తీసివేయగా మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు. అక్కడ కూడా మరో కాళ్ళు తొలగించినట్లు,చేతికి కూడా తీవ్ర గాయమైనట్లు స్థానికులు తెలిపారు. సిఐ రమేష్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

**బస్టాండు ప్రాంగణంలో అనేకమైన ప్రమాదాలు**

సున్నిపెంట బస్టాండ్ లో ఆక్రమణలు గతంలో నుండి పెరగడంతో బస్టాండుకు చాలీచాలని ప్రాంగణం ఉంది.దీంతో తరచుగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.గతంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ చేపట్టాలని లేదా ఆర్టీసీ డిపో ఏర్పాటు చేస్తూ నూతన బస్టాండ్ ని మరి ఏదైనా ప్రదేశంలో నిర్మించాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## యువకుడి హత్యకేసులో ముద్దాయి అరెస్టు



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ శ్రీనివాస రావు

**ఆత్మకూరు, మేజర్న్యూస్:** పట్టణానికి చెందిన ఖాదర్వలి అనే యువకుడి హత్యకేసులో ముద్దాయి అయిన ఫారూక్ను అరె స్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్లో సిఐ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో డిఎస్పి శ్రీనివాసరావు పాత్రికేయుల సమాశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన మృతుడు ఖాదర్వలి(20) తండ్రి షేక్ మాలిక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కురుకుంద గ్రామానికి చెందిన ఫారూక్, ఫిర్యాదు దారుడి చెల్లెలు కొడుకు మౌలాలి, కృష్ణాపురం గ్రామానికి చెందిన ముర్తుజావలి, హుశేన్బాష, ముజీబ్లు కలిసి హైదరాబాద్లో కవ్వాబన్ను వ్యాపారం చేసేవారు. బక్రీద్కు పండుగకు ఆత్మకూరుకు వచ్చే క్రమంలో వాహనంలో ముందు సీటులో కూర్చోనే విషయంలో కముర్తుజావలి, ఫారూక్కు గొడవ జరిగింది. 17వ తేది రాత్రి 9.30 గంటల సమయంలో గొడవను మనసులో ఉంచుకొని ఫోన్ చేసి నానా బూతులు తిట్టి కురుకుంద గ్రామం కొట్టాలచెరువు రస్తాలో ఉన్న రండి చూసుకుందామంటూ చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని బయటి స్పీకర్ పెట్టి వినిపించగా అక్కడే ఉన్న ఖాదర్వలి తీసుకొని వారించగా దమ్ముంటే ఇక్కడిరా అని చెప్పడి జరిగిందాన్నరు. రాత్రి 10.30 గంటల సయమంలో కురుకుందగా పోగా ఖాదర్వలిని కత్తితో పొడవడంతో మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. శుక్రవారం కొట్టాలచెరువు గ్రామ రస్తాలోని వైజక్షన్ వద్ద రావిచెట్టకింద ఉండగా సిఐ లక్ష్మినారాయణ సిబ్బందితో కలిసి ముద్దాయి ఫారూక్ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ నాగభూషణ్, ఎస్ఐ నారాయణ రడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు

4వ అంతస్తు, కెఎస్ ఐకాన్ షాపి, బెస్ట్ ప్రైస్ వెనుక, బిర్లా కాంపౌండ్, కర్నూలు, ఆం.ప్ర. 518002

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు మాశాఖల నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. అప్పు తిరిగి చెల్లించవలసినదిగా అనేకసార్లు నోటీసులు పంపిననూ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేదీ: 27.06.2024 (గురువారం), సాయంత్రం 4.00 గంటలకు మా శాఖల ఆవరణంలో ఆనగలు బహిరంగ వేలం వేయబడును. వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుని మిగిలిన బకాయి కూడా వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికీ మరియు నోటీసులను తిరస్కరించిన వారికీ పత్రికా ముఖమున చివరి సారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| బ్యాంకు శాఖ | రుణ ఖాతా సంఖ్య | బకాయిదారు పేరు | స్థూల బరువు |
|---|---|---|---|
| ఎమ్మిగనూరు | 189326630000332 | కురువ వీర నాగుడు | 11.6 గ్రాములు |
| ఎమ్మిగనూరు | 189326630000300 | అవుకు వీరేష్ అలియాస్ గొల్లవీరేష్ | 28.8 గ్రాములు |
| ఎమ్మిగనూరు | 189326630000418 | చావిడికాటి రాఘవ రెడ్డి | 12.8 గ్రాములు |
| బనగానపల్లె | 005916630000333 | పెరికల మధు | 8.2 గ్రాములు |
| కోవెలకుంట్ల | 080516540006946 | మారము ఫణికుమార్ | 22.1 గ్రాములు |
| కోవెలకుంట్ల | 080516540006945 | మారము ఫణికుమార్ | 14.7 గ్రాములు |

షరతులు: 1) వేలంలో పాల్గొనువారు రూ. 5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే) దరావతు చెల్లించవలెను. 2) వేలంలో ఆభరణములు గెలుపొందినవారు దరావతు సొమ్ము పోగా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు గెలుపొందని వారికి దరావతు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు మరియు నియమ నిబంధనలు మార్చుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) వేలంలో పాల్గొను వారు, వారి ఆధార్ మరియు పాన్కార్డ్ కాపీలను బ్యాంకు వారికి సమర్పించవలెను.

తేది: 21.06.2024 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### పంచాయితీ సిబ్బంది ఆధ్వర్యంలో
## వాటర్ ట్యాంకుల పరిశీలన



ట్యాంకులను పరిశీలిస్తున్న ఇంచార్జీ ఈఓఆర్డి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణం లోని కొండగేరి, సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న ఓహెచ్ఎల్ఆర్, జిహెచ్ఎల్ఆర్ వాటర్ ట్యాంకులను శుభ్రంగా ఉంచేటట్లు చర్యలు తీసుకోవాలని ఇంచార్జీ ఈఓఆర్డి మునిస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఇంచార్జీ ఈఓఆర్డి మాట్లాడుతూ, డిపిఓ ఆదేశాల మేరకు డిపిఓ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ పరిధిలోని ఓహెచ్ఎల్ఆర్, జిహెచ్ఎల్ఆర్ వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మద్రిస్వామి, వాటర్ మెన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజానికి దిక్సూచి రామోజీరావు
### మాజీ మంత్రి కేఈ ప్రభాకర్

**కర్నూలు రూరల్, మేజర్న్యూస్:** జర్నలిజానికి దిక్సూచి రామోజీరావు అని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ అనానరు. శుక్రవారం నగరంలోని కర్నూలు కలెక్టర్ కార్యాలయం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం మీడియా రూమ్ వద్ద రామోజీరావు సంతాప సభను ఫోటో వీడియో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మీసాలరామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కేఈ ప్రభాకర్ రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన జీవితాన్ని గడిపిన మహా గొప్ప వ్యక్తి రామోజీరావు అన్నారు. నేటి యువతరం ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామక్రిష్ణ, చెన్నయ్య, రామన్న, అనిల్, శ్రీనివాసులు, మురళి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కేఈ ప్రభాకర్

సూర్య

శనివారం | 22 జూన్ 2024

## ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేసిన గౌరుచరితారెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన గౌరుచరితారెడ్డి శుక్రవారం ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. విజయవాడలోని శాసనసభలో గౌరుచరితారెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌ను కలిశారు.

## రవీంద్ర, జి.పుల్లయ్య కళాశాలల్లో యోగా దినోత్సవం



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** వెంకాయపల్లెలోని రవీంద్ర, జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సూర్య నమస్కారాలు, యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా రవీంద్ర కళాశాల ప్రిన్సిపాల్ కేఈ శ్రీనివాసమూర్తి, జి.పుల్లయ్య కళాశాల ప్రిన్సిపాల్ సి.శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా అంతర్జాతీయ గుర్తింపు పొందడానికి ప్రధాని నరేంద్రమోడీ కారణమన్నారు. యువత యోగాను ఎల్లప్పుడు తమ దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్య సమస్యలు దూరం

### – ఆర్‌యూ వీసీ సుధీర్‌ప్రేమ్‌కుమార్



సన్మానం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకుంటే ఏ విధమైన ఆరోగ్య సమస్యలు, మానసిక ఆందోళనలు దరిచేరవని రాయలసీమ విశ్వవిద్యాల వైస్‌ఛాన్సలర్ ఆచార్య బి.సుధీర్‌ప్రేమ్‌కుమార అన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్సిటీ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యోగా వల్ల శారీరక అనారోగ్యాలు, మానసిక ఆందోళనలను నియంత్రించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు వేశారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుందరానంద్, హరిప్రసాద్‌రెడ్డి, నాగరాజు, వెంకటరత్నం, విజయుడు, నాగచంద్రుడు, శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రభుత్వ బ్యాగులు పంపిణీ

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామంలో బిసి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సర్పంచ్ మోహన్ రాజ్,విద్యాకమిటి చైర్మన్ శేకన్న,వార్డు మెంబర్ ఉసేనిలు పుస్తకాలు,బ్యాగులు పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలు తెరచిన వెంటనే పుస్తకాలు, బ్యాగులు అందచేశారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిజ,గ్రామ యువకులు అఖిల్,విశ్వలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** నగరంలోని జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సేవ సదన్‌లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది యోగాసనలు వేశారు. న్యాయశాఖ ఉద్యోగి, యోగా ముంతాజ్ యోగాసనాలు వేయించారు. అనునిత్యం ఎదురయ్యే అటుపోట్లను అధిగమించడానికి యోగా ఎంతో తోడ్పాటు అందిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బుట్టా రేణుక జన్మదిన వేడుకలు

★ రక్తదానం చేసిన వైకాపా శ్రేణులు

★ పార్టీ కార్యాలయంలో సందడి



రక్తదానం చేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కర్నూలు మాజీ ఎంపి , ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం వైకాపా పార్టీ కార్యాలయంలో వైకాపా శ్రేణులు కేకు కట్‌చేసి బుట్టారేణుక 53వ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మున్సిల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, నందవరం మండలం ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, బుట్టా నాగరాజు, కౌన్సిలర్లు ఆధ్వర్యంలో .జరిగిన వేడుకల సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటికి రక్తదానం అందించారు. ఆమె జన్మదిన పురష్కరించుకుని వైకాపా కార్యాలయం సందడి సందడిగా కనిపించింది. అందుబాటులో లేని బుట్టాకు చరవాణి, సామాజిక మాత్యమాలద్వార జన్మదిన శుబాకాంక్షలు తెలిపారు వైరాపా శ్రేణులు, అభిమానులు, దీనికి ఆమె ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. మీ అభిమానం ఎల్లవేలల ఇలానే చేపించి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చరిత, షబ్బీర్, ఇస్సాక్, అమాన్, వాహిద్, రమేష్, బాబులాల్, షరీష్, మన్సూర్, బోడబండ రవి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వైకాపా నాయకులు

## కేఈ శ్యామ్‌కుమార్ ప్రమాణస్వీకారికి తరలివెళ్లిన టీడీపీ నాయకులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** పత్తికొండ శాసనసభ సభ్యునిగా కేఈ శ్యామ్‌కుమార్ శుక్రవారం విజయవాడలోని అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు విజయవాడకు భారీగా తరలివెళ్లారు. అసెంబ్లీశ శాసనసభ్యునిగా ప్రమాణస్వీకారం చేసి బయటకు వచ్చిన వెంటనే కేఈ శ్యామ్‌కుమార్‌కు మండలం నుంచి తరలివెళ్లిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శాలువా, బొకేలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటపతిలు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో విజయం సాధించిన కేఈ శ్యామ్‌కుమార్ శాసనసభలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడం తమకు ఒక పండుగలా ఉందన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతాయన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రజలకు మంచి పాలన అందిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడతారన్నారు.



ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌తో టీడీపీ నాయకులు



## టీడీపీ శ్రేణులు సంబరాలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డి రెండోసారి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయడం పట్ల శనివారం పట్టణ టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి తురేగల్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప సర్కిల్లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రజలు డాక్టర్ బీవీ. జయనాగేశ్వరరెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తారన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి బీవీ కుటుంబానికి అడ్డా అని మరోసారి నిరూపించిన నియోజకవర్గ ప్రజలందరికీ వారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రైటర్ రవికుమార్, ఉరుకుంద, నాగూర్ భాష, ఈరన్న, వాల్మీకి రాజు, హనీఫ్ బేగ్, ముగతి గ్రామ అధ్యక్షుడు భార్గవ్, జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ సభ్యులు ఆడిమి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె శాసన సభ్యులు రోడ్డు భవనాల శాఖా మాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి శుక్రవారంనాడు రెండవసారి బనగానపల్లె శాసన సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ కండువావేసి సత్కరించారు.



నారా లోకేష్‌తో మంత్రి బీసీ

## రాయితీ విత్తనాలు రైతులకు అందాలి : జేసీ

### – ఆకస్మీకంగా తనిఖీ చేసిన ఆర్‌బీకె కేంద్రం

**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** మాసాపేట గ్రామంలో జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అనంతరం అతనిచేత ఏవో పీరునాయక్ రాయితీ సబ్సిడీ విత్తనాలను ఖరీఫ్ సీజన్ కావడంతో వ్యవసాయదారులకు సకాలంలో రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. అనంతరం ఏవో పీరునాయక్ మరియు గ్రామ టీడీపీనాయకుడు కమతం వీరారెడ్డి, కమతం రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం అతను మాట్లాడుతూ ఆర్.బి.కె. కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేపట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో వర్షాలు పడుతుండడం వల్ల ప్రభుత్వం విత్తన సరఫరాను సకాలంలో అందించడంలో పంటలు సంవృద్ధిగా పండి రైతుల్లో ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. సబ్సిడీ విత్తనాలను రాయితీలను వినియోగించుకొని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు కందులు, శెనగలు పలు విత్తనాలను పంపిణీ చేస్తామని ఖరీఫ్‌లో మొక్కజొన్న కందులు, గడ్డి జాతి విత్తనాలు అందుబాటులో ఉంటాయని కావలసిన రైతులు ఆర్‌బికేలో సంప్రదించి ముందస్తుగానే పేర్లు నమోదు చేసుకోవాలని ఏవో పీరునాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సబ్సిడీవిత్తనాలను అందజేస్తున్న దృశ్యం



పెట్రోల్ బంకును తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్

**– జాయింట్ కలెక్టర్ పెట్రోల్ బంకు తనిఖీ**

మండల పరిధిలోని మాసాపేట గ్రామంలో కొత్తగా ఏర్పరచిన పెట్రోల్ బంకును ఆకస్మికంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి తనిఖీ చేపట్టాడు. పెట్రోల్ బంకుకు సంబంధించిన తదితర పత్రాలు తనిఖీ చేసి తహసిల్దార్ తులశమ్మకు పూర్తి నివేధిక సమర్పించమని ఆదేశించారు. అతని వెంట డిప్యూటీ తహసిల్దర్ సెహనాజ్, ఆర్ఐ మహ్మద్‌బాషా, వీఆరోవో రాఘవేంద్ర, పెట్రోల్ బంకు యజమానులు తదితర అధికారులూ పాల్గొన్నారు.

పరిపూర్ణ వికాసానికి

# యోగాభ్యాసం ఎంతో అవసరం

- యోగాతో ఆరోగ్యం... మనస్సు... మానసిక శాంతి
- ప్రాచీన యోగాను అంతర్జాతీయ స్థాయికి తెచ్చిన మోదీ
- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం
- యోగా పితామహుడు పతంజలి


యోగాసనాలు వేస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అతి ప్రాచీనమైన యోగాకు పూర్వ వైభవం తేవడంలో బీజేపీ ప్రభుత్వం సఫలమైందని, ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదిని ప్రధానమంత్రి మోదీ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలని 2015లో ప్రవేశపెట్టారు. దాదాపు పదేళ్ళ క్రితం మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలుపునివ్వడంతో ప్రతి యేడాది 21వ తేదీ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పతంజలి మహర్షి మానవుడికి అవసరమైన 12సూర్య నమస్కారాలతో పాటు మరికొన్ని ఆసనాలు కుదించి మానవుడి ఆరోగ్యానికి అందించారు. మనోఆత్మల పరిపూర్ణ వికాసమే యోగం అని చెప్పవచ్చు. యోగం పొందాలంటే యోగాసనాలు, ప్రాణాయామం, యమనియమాలు తప్పక పాటించాలి. యోగసాధన ఆరోగ్య సంరక్షణకు అనివార్యం. మానవుని దైనందిన ఆరోగ్య జీవన విధానంలో యోగసాధన ప్రధాన అంశంగా చెప్పవచ్చు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో యోగాసనాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.

**జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రాంగణంలో:** ప్రతిరోజు యోగా చేయడం వల్ల శారీరక మానసిక ఒత్తిడుల నుంచి బయటపడి సమతుల్యమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు వెల్లడించారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా నంద్యాల ఆయూష్ విభాగం వారు పద్మావతినగర్‌లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన యోగా శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల శారీరక, మానసిక సామర్థ్యం పెరగడంతో పాటు మనస్సు, శరీరం సమతుల్యమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకుని ఆనందంగా జీవించాలన్నారు. మనస్సు, శరీరముల మధ్య సంయమనం కలుగ చేయడమే యోగా లక్ష్యమన్నారు. ఆధునిక జీవన శైలిలో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాతో మమేకం కావాలన్నారు. సామూహిక యోగా కార్యక్రమంలో కమిషనర్ నిరంజన్‌రెడ్డి, ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ అధికారి యశోదర, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి రాజు, ఆయూష్ శాఖ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

**శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఎన్‌సీసీ బాయ్స్, అండ్ గర్ల్స్ క్యాడెట్స్ యోగా సాధనలో భాగస్వాములయ్యారు. ఈకార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీనివాసులు


శాంతినికేతన్‌లో యోగాసనాలలో పాల్గొన్న విద్యార్థినులు

నంద్యాల పట్టణం ప్రముఖ యోగా కేంద్రం సత్యసాయి ధ్యానమండలి గురూజీ భిక్షమయ్య, బాలా అకాడమీ చైర్మన్ కొండయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బిక్షమయ్య మాట్లాడుతూ అందరికి ఆరోగ్యం అదే మన ప్రథమ ప్రాధాన్యం శారీరక మానసిక ఆరోగ్యం కోసం యోగా మన దినచర్యలు భాగం కావాలన్నారు. యోగాభ్యాసం వల్ల సుప్త సాత్విక స్థితిని పొందాలన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా యోగాను ప్రాచుర్యంలో తెచ్చిన మన ప్రధానినరేంద్ర మోదీ అన్నారు. 21న యోగా డేను అందరూ ఘనంగా యోగాసనాలు వేస్తూ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషించ దగ్గ విషయమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపుగా 190 దేశాలు పైగా అంతర్జాతీయ యోగా డేకు మద్దతు తెలుపడం ఎంతో శుభదినం అన్నారు.

**క్రీడాభారతి ఆధ్వర్యంలో :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా భారతి పేరును నంద్యాల జిల్లా అధ్యక్షులు శాంతినికేతన్ పాఠశాల చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో నిమ్మకాయల సుధాకర్ అధ్యక్షతన అంతర్జాతీయ యోగా దినోత్సవంను బొమ్మలసత్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో జరిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ ఆనంద్ కుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు. ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ యోగాను జీవితంలో ఒక భాగంగా చేసుకుని మానసిక శారీరకంగా ఆరోగ్యం జీవించాలని మొబైల్స్‌కు అంకితమై జీవితానిన పాడు చేసుకోవద్దన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ యోగా అనేది రెండు రోజులు ఆచరించేది కాదని జీవితం ఉన్నంతవరకు చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. సుధాకర్ మాట్లాడుతూ యోగాన్ని అభ్యసించడం ద్వారా విద్యార్థులో వచ్చే మానసిక ఆందోళనలు తగ్గుతాయన్నారు.


సామూహిక యోగాసనాలు వేస్తున్న జాయింట్ కలెక్టర్

**బీజేపీ ఆధ్వర్యంలో :** నంద్యాల జిల్లా బీజేపీ పార్లమెంట్ కోఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో గోస్పాడు మండలం ఏపీ మోడల్ పాఠశాలలో, పట్టణంలోని విశ్వనగర్ ఉన్న ప్రగతి విద్యామందిర్‌లో యోగా దినోత్సవాన్ని జరిపించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు కశెట్టి కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈసందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ఆసనాలు వేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు స్వాతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, బాలన్న, మధు, ఎలిశెట్టి శ్రీదేవి పాల్గొన్నారు.

**ఆయూష్ యోగా కేంద్రంలో :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఆయూష్ యోగా నిర్వాహకులు ఆనంద్ గురూజీ పేర్కొన్నారు. ఆయూష్ యోగా ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని స్థానిక మున్సిపల్ పార్క్‌లోని ఆయూష్ యోగా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, 12వ వార్డు కౌన్సిలర్ శ్యామ్‌సుందర్‌లాల్‌లు పాల్గొని యోగాసనాలు చేశారు. ఈసందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక స్థితి కూడా బాగుంటుందన్నారు. నేటి ఆధునిక జీవితంలో మనిషి ప్రతిరోజు ఒక గంట పాటు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చన్నారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే యోగాభ్యాసం చేయిస్తున్న ఆనంద్ గురూజీని అభినందించారు. యోగా చేయడం వల్ల తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా మానసిక ఒత్తిడిని తట్టుకోవచ్చని యోగా వల్ల ఎటువంటి జబ్బులు రావని ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలని ఆయన పిలుపునిచ్చారు.


బీజేపీ నేత అభిరుచి మధు, తదితరులు యోగాసనాలు వేస్తున్న దృశ్యం


అమరయోగ వికాస కేంద్రంలో యోగాసనాలు ప్రదర్శిస్తున్న దృశ్యం


ఆయూష్ యోగా కేంద్రంలో ఆసనాలు వేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్


ఎన్ఎండి ఫిరోజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## యోగాతో మానసిక ఉల్లాసం

– మండల వ్యాప్తంగా ఘనంగా యోగా డే

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** యోగాతో శారీరక, మానసిక సమస్యలు దూరం అవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ యోగా డే సందర్భంగా స్థానిక మోడల్ స్కూల్ కస్తూర్భా పాఠశాల, వివిధ పాఠశాలలతో పాటు ఏపీవో ఆధ్వర్యంలో పెద్దదేవళాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజు యోగా చేయడంవల్ల అనారోగ్య సమస్యలతో పాటు ఒత్తిడిని జయించవచ్చని తెలిపారు. పురుషులు, మహిళలు, పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యం యోగా ద్వారా పొందవచ్చని యోగా, ధ్యానం, ఆధ్యాత్మిక సాధనకు, మానసిక ఆరోగ్యం, గుండె సమస్యలు స్థూలకాయం మొదలైన దీర్ఘకాలిక వ్యాధులకు ఉపశమనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాకాధికారులు యశోద, మోహన్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రఫీ, ఏపీవో వసుధ, కస్తూర్భా పాఠశాల ప్రిన్సిపల్ దాక్షాయిణీ, యోగా గురువు నాగరాజు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.


కస్తూర్భా పాఠశాలలో యోగా ఆసనాలు వేసిన విద్యార్థులు

## జనసేనపార్టీ బలోపేతానికి కృషి చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు లక్ష్మన్న

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని జనసేన మండల నాయకులు ,కార్యకర్తలు ఐక్యమత్యంతో, పట్టుదలతో క్రమశిక్షణతో నడుచుకొని పార్టీ బలోపేతం కోసం చేద్దామని జనసేన మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జీ వాల్మీకి లక్ష్మన్న పేర్కొన్నారు. శుక్రవారం మంత్రాలయంలో జెఎస్పీ కార్యకర్తల నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే నాయకులను కలుస్తానన్నారు. ఏన్డీఏ కూటమి కేంద్ర, రాష్ట్రాల్లో ఉంది. రాష్ట్రాన్ని కూడ స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మారుస్తారని కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం నియోజకవర్గ పార్టీ ఇంచార్జికి నాయకులు, కార్యకర్తలు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్న, సుమిత్ర, మంజునాథ్, వీరారెడ్డి, రమేష్, నాగరాజు, అబ్రహం, ప్రభుదాస్, రవిచంద్ర, లోకేష్, పౌలు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు ఇంకా సిగ్గు రాలేదు

– టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు


మట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వైసీపీని ప్రజలు ఓడించినా ఆ పార్టీ నాయకులకు ఇంకా సిగ్గు రాలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. వైసీపీకి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేదన్నారు. కేవలం 11సీట్లకే పరిమితం చేశారన్నారు. దీన్ని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు నారా చంద్రబాబునాయుడు, నారాలోకేష్‌ను విమర్శించే పని పెట్టుకున్నారన్నారు. గుడివాడ గుట్కారాయుడు నాని మద్యం సేవించి చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్‌ను నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, నోరు మూసుకోకపోతే గుడివాడ ప్రజలు నీ నాలువ కోస్తారని హెచ్చరించారు. సూపర్‌సిక్స్ పథకాలతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## పోలీసు శాఖకు అనుభవం ఉన్న అధికారి అవసరం

– ఎమ్మెల్సీ బీటీ నాయుడు


పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ పోలీసుగా పదవీ బాధ్యలు చేపట్టబోయే ద్వారాక తిరుమలరావును కర్నూలు శాసనమండలి సభ్యులు బీటీ నాయుడు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరిచంఆని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీనాయుడు మాట్లాడుతూ ద్వారాక తిరుమలరావుకు పోలీసు శాఖలో సీనియర్ అధికారిగా అపారమైన మంచి పట్టు ఉందని కొనియాడారు. ద్వారకా తిరుమలరావును కర్నూలు జిల్లా వాసిగా తాను కలవడం పట్ల గర్వంగా ఉందన్నారు.

సూర్య
శనివారం | 22 జూన్ 2024

## మంత్రులను కలిసిన కేంద్ర కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి




మంత్రులు టీజీ భరత్, జనార్ధన్ రెడ్డి లను కలిసిన వాసు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రులు టిజి భరత్ మరియు బిసి జనార్ధన్ రెడ్డిలను కేంద్ర కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాసరెడ్డి (వాసు) శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం అమరావతిలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలను వాసు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## 25న సగరుల ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న సగరుల నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 25వ తేదీ (మంగళవారం) ఎమ్మిగనూరుపట్టణంలో సగరులఆత్మీయ సమ్మేళనంను శ్రీరామ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు కర్నూలు జిల్లా సగర ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షుడు సంఘం యు.సత్తన్న, ప్రధాన కార్యదర్శి యు.కే వీరేంద్రలు శుక్రవారం తెలిపారు. జరుగు సమావేశంలో ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్ష ఎన్నిక,స్థానిక సగర సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్ష ఎన్నిక 2019లో జరిగిందని, నాలుగేళ్లు పూర్తి అవుతున్నా పట్టణ అధ్యక్ష ఎన్నిక జరగలేదని,ఈ సమావేశంలో ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్ష ఎన్నిక, సమస్యలు, ఎన్నికలు తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. సమావేశానికి సగరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రోటోకాల్ మరిచిన జడ్పీ పాఠశాల హెచ్ఎం..

**మండల స్థాయి అధికారులు..**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఉమారాజేశ్వరి బుధవారం విద్యార్థులకు జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు. హనుమాపురం ఎంపిటిసి నరవ శశిరేఖ చేత ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయించారు. అయితే ఆమె కనీసం జడ్పీటీసీ సభ్యురాలు కాని. ఎంపిపి కాని. ఎంపిటిసి.స్థానిక గ్రామ సర్పంచ్ గాని. ఎవ్వరికి సమాచారం ఇవ్వకుండా కనీసం ప్రోటోకాల్ పాటించకుండా పాఠ్య పుస్తకాలను ఎలా పంపిణీ చేయిస్తారని ఎంపిపిశ్రీవిద్య. జడ్పీటీసీ సభ్యురాలు జాము రాజేశ్వరి. స్థానిక గ్రామ సర్పంచ్ మాల రామాంజనేయులు అన్నారు. శుక్రవారం పెద్దకడబూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు కూడా ప్రభుత్వా కార్యక్రమాలు సమావేశ లుజరిగెటప్పుడు ప్రజలతోఎన్నికైన ప్రజాప్రతినిధులనుకూడా ఆహ్వానించాలని వారు అన్నారు. అలా చేయని పక్షంలో అటు వంటి వారిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. అలాగే ఏమాత్రం ప్రోటోకాల్ లేని వ్యక్తులతో ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు ఆహ్వానిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇకనైనా ప్రభుత్వ కార్యక్రమలలో మండల ప్రజాప్రతినిధులను ఆహ్వానించేవిదంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని జిల్లాస్థాయి అధికారులను కోరుతున్నాము ఈసమావేశంలో జడ్పీటీసీ జాము రాజేశ్వరి. ఎంపిపి శ్రీ విద్య. ఎంపిటిసి. సుజాత. సర్పంచ్ మాలరామాంజిని. ఇస్మాయేలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



యోగా నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** అంతర్జాతీయ పదవ యోగా దినోనత్సవాన్ని శుక్రవారంనాడు బనగానపల్లె పట్టణంలోని డిగ్రీ కళాశాల మరియు జూనియర్ సివిల్ కోర్టు నందు ఘనంగా నిర్వహించారు. కోర్టు నందు సిబ్బంది బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జెడ్జి అబ్దుల్ రహిమాన్ నేతృత్వంలో యోగా గురువు తిరుమలేష్ పర్యవేక్షణలో కోర్టు స్టాఫ్ , న్యాయవాదులు, కోర్టుకు వచ్చిన కక్షిదారులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో బార్ అశోషియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఖాజా హుసేన్, వెంకటేశం, తులశీశ్వరమ్మ, రఘురామిరెడ్డి, సలావుద్దీన్, సీనియర్ న్యాయవాదులు పరశురామిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, యూసుఫ్ హుసేన్, క్రిష్ణా రెడ్డి, జగన్నాథ రెడ్డి, ఆజాం హుసేన్, ప్రకాష్ రెడ్డి, నాగేంద్రర్ రెడ్డి, కమల్‌తేజారెడ్డి, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

# వ్యక్తిగత, సమాజం కోసం యోగా

**– కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**



యోగాసనాలు వేస్తున్న దృశ్యం



బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** వ్యక్తిగత మరియు సమాజం కోసం యోగాఎంతో ముఖ్యమనికర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. శుక్రవారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ, నగర పాలక సంస్థ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమానికి కర్నూలు ఎంపీతోపాటు జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు, జాతీయ యోగా సంఘం సభ్యులు శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. జిల్లా యోగా అసోసియేషన్ సభ్యులు విజయకుమార్, అవినాష్‌శెట్టి వారి బృందం కార్యక్రమానికి హాజరైన యోగా సాధకులు, పాఠశాల విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. యోగా సాధకులు నృత్యంలో కూడిన వేసిన యోగాసనాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏదో ఒక నినాదాన్ని పాటిస్తుందన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం వ్యక్తిగత మరియు సమాజం కోసం యోగా అనే నినాదాన్ని తీసుకవచ్చిందన్నారు. పూర్వం నాట్యంతో మానవాళికి ఎంతో నేర్పించాలన్నారు. మొత్తం ప్రపంచానికి అంతటికి గురువు మన భారతదేశం అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను ఆచరించి మానవళి అంతా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలన్నారు. డీఆర్వో మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రతి నిత్యం యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో యోగాలో గుర్తింపు పొందిన ప్రసన్నను అభినందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యోగా సంఘం సభ్యులు శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి, జిల్ల ఆయుష్ అధికారి చంద్రశేఖర్, డీఎస్‌డీవో భూపతిరావు, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు, హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి, ఏపీ సేటట్ యోగా అసోసియేషన్ చైర్మన్ డి.లక్ష్మికాంతరెడ్డి, సెట్కూరు సీఈవో రమణ, డీఎంఅండ్‌హెచ్‌ఓ ప్రవీణ్‌కుమార్, విద్యాశాఖ ఏడీ శ్యామ్యూల్‌పాల్, ఎన్‌సీసీ 28బెటాలియన్ అడ్మిన్ ఆఫీసర్ మేజర్ శశికుమార్, కెవిసుబ్బారెడ్డి, సీనియర్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ద్వారం ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, కెవిఎస్.ప్రసాద్, స్కూల్స్ అండ్ గేమ్స్ సెక్రటరీ జోసెఫ్‌లక్ష్మయ్య, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలులో భారీ వర్షం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. హఠాత్తుగా కురిసిన వర్షంతో కర్నూలు నగరం తడిచి ముద్దయింది. నగరంలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఐదు రోడ్ల కూడలి, జిల్లా పరిషత్, కిడ్స్ వరల్డ్, మెడికల్ కాలేజ్, అశోక్ నగర్ అండర్ బ్రిడ్జ్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోయింది.




ఫోటోగ్రాఫర్‌ఫోటోలు : ఆంజనేయులు, మేజర్ న్యూస్ ఫోటోగ్రాఫర్

## కేజీబీవీలో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు



కేజీబీవీలో విద్యార్థులతో పాటు యోగా నిర్వహిస్తున్న దృశ్యం

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో యోగా దినోత్సవం ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యోగా పిల్లలకు మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని మానసిక స్థితి కూడా బాగుంటుందని నేటి ఆధునికజీవితంలో ప్రతి ఒక్కరూ రోజులో ఒక అర్ధగంట పాటు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు మానసిక ఒత్తిడిని జయించవచ్చని అన్నారు. యోగాతో చిన్న చిన్న మానసిక సమస్యలను దూరం చేసుకోవచ్చని, క్యాన్సర్, సైనస్ తదితర చిన్నపాటి రోగాలను యోగాతో జయించవచ్చని ప్రిన్సిపల్ విజయలక్షిమ అన్నారు. కస్తూర్బా ఉపాధ్యాయ సిబ్బంది, బాలబాలికలు పాల్గొన్నారు.

## కేశవరెడ్డిలో ఘనంగా యోగా దినోత్సవం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**




యోగాసనాలు వేసిన కేశవరెడ్డి విద్యార్థులు

నగరంలోని అన్ని కేశవరెడ్డి పాఠశాలల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వజ్రాసనం, త్రాడాసనం, త్రికోణాసనం, పద్మసనాలు వేశారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.కేశవరెడ్డి మాట్లాడుతూ అధ్యాత్మిక చింతనకు పుట్టినిల్లు అయిన భారతేదశంలో పురుడు పోసుకున్న యోగా నేడు ప్రపంచ దేశాలన్ని అమలు పరుస్తున్నాయనడంలో అతియోశక్తి లేదన్నారు. మానసిక ఒత్తిడిని యోగా దూరం చేస్తుందన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**పాములపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక ఏఎన్ఆర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయుర్వేద వైద్య అధికారిని సావిత్రి ఆధ్వర్యంలోఈకార్యక్రమం చేపట్టారు సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం విద్యార్థులు, ఉపాధ్యాయులు చేయటం జరిగింది. ఈ సందర్బంగా వైద్య అధికారిని సావిత్రి మాట్లాడుతూ ”యోగా వల్ల శారీరక ఆరోగ్యమే కాక, మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రతి రోజూ యోగా సాధన విద్యార్థులు చేయటం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలో మానసిక ఉల్లాసం కలగటమే కాక ఏకాగ్రత పెరిగి, చదువులో బాగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి యునాని మెడికల్ ఆఫీసర్ జమాలుద్దీన్ సిబ్బంది మెహబూబ్ భాష, పీరా సాహెబ్,మల్లికార్జున,యోగ టీచర్లు శివ, మల్లేశ్వరి,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల, మరియు విద్యార్థులు ఆశా వర్కర్లు భవిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఉన్న ఎల్‌కేఆర్ గ్లోబల్ స్కూల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిపారు. క్రీడా మరియు యోగా సంస్థ అధ్యక్షుడు జయభరత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పుల్లయ్య, సురేష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జయభారత్‌రెడ్డి మాట్లాడుతూ యోగావల్ల విద్యార్థిని విద్యార్థులకు సంపూర్ణ మనోవికాసం కలుగుతుందని అన్నారు. అలాగే ఏకాగ్రత అంతర్గత శాంతి మరియు సామరస్యాన్ని పొందగలరని పేర్కొన్నారు. అందువల్ల ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు యోగ జీవితంలో ఒక భాగంగా మలుచుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి కార్యక్రమాన్ని పాఠశాలలో ఏర్పాటు చేసినందుకు యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రిన్సిపల్ కోటి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ నిర్మల, ఏవో రమణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సయ్యద్ బాబా ఫరీద్ స్వామి ఉరుసు

పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



దర్గాలో ఫాతేహాలు చేస్తున్న పీఠాధిపతులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిరాలదొడ్డి సబ్ స్టేషన్ వద్ద వెలిసిన శ్రీ సయ్యద్ బాబా ఫరీద్ స్వామి 15వ ఉరుసు శనివారం దర్గా పీఠాధిపతి సయ్యద్ నూర్ బాబాసాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. బాబాఫరీద్ స్వామి సమాధికి గంధాన్ని పూసినూతన వస్త్రాలు, పూలు, అత్తర్లతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు చేపట్టారు. స్వామి దర్శనానికి అధిక సంఖ్యలో ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో దర్గా పరిసరాలు కిటకిట లాడాయి. వచ్చిన భక్తులకు, ప్రజలకు దర్గాలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి ఖావాలీ పోటీలు అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖాదర్ బాబా సాహెబ్, సర్ఫరాజ్



బాబా సాహెబ్, కౌతాళం ఖాదర్ లింగా స్వామి దర్గా పిఠాధిపతి మున్నా సాహెబ్, రోమి సాహెబ్, తక్కలకోట పిఠాధిపతి చాంద్ పీరా సాహెబ్, దర్గా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు

**తిరుపతి - శ్రీశైలం ఆధ్యాత్మిక వైష్ణవ, శైవ క్షేత్రాల కారిడార్ ఏర్పాటు చేయాలి**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** నల్లమల అరణ్యంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ మర్యాదలతో బైరెడ్డికి అధికారులు స్వాగతం పలికి ఎగువ అహోబిలంలో లక్ష్మి నరసింహ స్వామి మూలవిరాట్‌కు, దిగువ అహోబిలంలో ఉత్సవ మూర్తులను బైరెడ్డి దర్శనం చేసుకున్నారు, ఆలయ పూజారులు బైరెడ్డిని శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదం అందించిఆశీర్వదించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి – శ్రీశైలం పుణ్యక్షేత్రాలను కలుపుతూ నల్లమల ప్రకృతి అందాలను ఆశ్వాధించేలా వైష్టవ, శైవ క్షేత్రాల దర్శనం కారిడార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని కోరారు. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుగా తన కూతురు



బైరెడ్డిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

డాక్టర్. బైరెడ్డి శబరి విజయం సాధించడంతో అహోబిలంలో స్వామి అమ్మ వార్లను దర్శనం చేసుకొని మొక్కలు తీర్చుకున్నామని, ఎంపి శబరితో ఈ పుణ్యక్షేత్రాల కారిడార్ కు కృషి చేస్తామన్నారు.

# డయేరియా నియంత్రణపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1 నుంచి ఆగస్టు 31వరకు అవగాహ కల్పించేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ అతిసార కేసుల వ్యాప్తి, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టరేట్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ చాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో డయేరియా నియంత్రణ, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా అతిసార కేసుల వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ఐఈసీ యాక్టివిటీలను చేపట్టాలన్నారు. ఆరోగ్య శాఖ సహకారంతో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారుల అంగన్‌వాడీలతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ కార్నర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారుల్లో గ్రోత్ మానిటరింగ్ నిర్వహించడంపై అంగన్‌వాడీ వర్కర్లకు శిక్షణ ఇవ్వడం, తక్కువ బరువు ఉన్న పిల్లలకు పోషకాహారం అందించడం చేయాలన్నారు. తాగునీటి పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, పూర్తిగా తనిఖీ చేసి లీకేజీలను నియంత్రించాలని కలెక్టర్ ఆదేశించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

# విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** యోగా దినోత్సవంసందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని పిరమిడ్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుచున్న యశ్రం. చరిత,ఆరో తరగతిచదువుచున్నా యశ్రం. భవితలు యోగా విన్యాసాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యాన్ని, విద్యార్థులకు యోగా తరగతులు నేర్పిస్తున్న గురువు స్వామి ని, విద్యార్థులను జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు ప్రత్యేకంగా అభినందిస్తూ అక్క చెల్లెలు అయిన విద్యార్థినిలను అమ్మాయిలని చులకనగా చూడకుండా ప్రోత్సహిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

# బహుమతులు అందజేత

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని జనసేన నాయకుడు సప్పోగు భాస్కర్ ఆధ్వర్యంలో సంత నాగలాపురం గ్రామంలో నిర్వహించిన పరుగు పందెం పోటిల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. జరిగిన పరుగుపందెం పోటిల్లో మొదటి విజేత గొల్ల హరి, రెండో విజేత బోయ నరసింహుడు,మూడో విజేత వడ్ల ఈరన్నలకు సప్పోగు భాస్కర్ వెండి రింగులు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యస్.రాజేష్ నాయుడు, జయకృష్ణ, ఇమామ్ బాషా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



యోగా చేస్తున్న విద్యార్థులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని ఎంపీ ఎక్స్ ఈవో సుబ్బరాయుడు వెంకటేశ్వర్లు తెలిపారు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో ఉన్న బర్డ్స్ ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యోగా డేను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ విద్యార్థులు విద్యార్థినిలు చేసిన యోగ ఆసనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే చాగలమరి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బాలల ఉన్నత పాఠశాలలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు విజయలక్ష్మి కోటయ్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు యోగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు ఎమ్మెల్యే ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కల్లో విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా భూమా అఖిల ప్రియ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.. అమరావతి లోని అసెంబ్లీలో ప్రోటెంస్పీకర్ సమక్షంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో భాగంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా భూమా అఖిల ప్రియ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని, ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా జడ్జి ఆర్ .వి.వి.ఎస్ మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక టిఎస్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో ప్రపంచ యోగ దినోత్సవంను పురస్కరించుకొని యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఐదవ అదనపు జిల్లా జడ్జి మురళీకృష్ణ మాట్లాడుతూ మానసిక ఆనందాన్ని, శారీరకంగా దృఢంగా మార్చే దివ్య ఔషధమే యోగ అన్నారు. ప్రతి మనిషి జీవితంలో యోగ ఒక భాగం కావాలన్నారు.. ప్రతి ఒక్కరు యోగాను వారి వారి దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలన్నారు. అనంతర ం యోగా మాస్టర్లు వివిధ రకమైన యోగాసనాలను చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ న్యాయమూర్తులు శైలజ, ఈశ్వర్ వెంకటప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, యోగా మాస్టర్ వెంకటాద్రి, రాధాకృష్ణారెడ్డి మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.



యోగా చేస్తున్న దృశ్యం

# కేసీ కాలువలో గుర్రపు డెక్క ఆకు తొలగింపు

## - శరవేగంగా పనులు చేస్తున్న అధికారులు


గుర్రపు డెక్క ఆకును తొలగించిన అనంతరం శుభ్రంగా కనిపిస్తున్న కేసీ కాలువ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగర పరిధిలో ప్రవహిస్తున్న కేసీ కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును తొలగించే పనిని నీటి పారుదల, నగర పాలక సంస్థ అధికారులు ప్రారంభించారు. ఈ ఆకు కారణంగా దోమల వ్యాప్తి గణనీయంగా పెరిగిపోవడంతో గత చలి కాలంలో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దోమ కాటు కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురై ఆసుపత్రులపాలయ్యారు. అయినా నాటి పాలక పక్షం స్పందించి చర్యలు తీసుకోకపోవడంతో అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం మారడం, కర్నూలు ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం మంత్రిగా కూడా నియమితులైన టీజీ భరత్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కేసీ కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకు అంశం కూడా ఆయన ప్రస్తావించి అధికారుల తీరును తప్పు పట్టారు. వెంటనే ఆ ఆకు తొలగింపు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దాంతో వారు చర్యలు తీసుకొని కేసీ కాలువలో గుర్రపు డెక్క ఆకును తొలగించే పనులు వేగవంతం చేశారు. దీంతో రానున్న రోజుల్లో ప్రజలకు దోమల బెడద తొలగడంతో పాటు కేసీ కాలువకు నీరు విడుదల అయితే దిగువకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రవహిస్తుందని ఆశాభావంతో ఉన్నారు.


రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో కేసీ కాలువలో గుర్రపు డెక్క ఆకును తొలగిస్తున్న యంత్రాలు

# ఏకోపాధ్యాయులతో కొనసాగుతున్న పాఠశాలలు

- ★ బోధన అందక విద్యార్థులు ఇబ్బందులు
- ★ ఉపాధ్యాయులను నియమించాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- ★ శిథిలావస్థలో కొత్తపేట పాఠశాల


నెరణికి తాండ పాఠశాలలో బోధన చేస్తున్న ఒకే ఉపాధ్యాయుడు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలు ఏకోపాధ్యాయులతో కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని నెరణికి గిరిజన తాండ,మజర గ్రామమైన కొత్తపేట,నాగరకన్వి,హోన్నూర్ ఇతర గ్రామాలల్లో ఉన్న పాఠశాలలో ఏళ్ళ తరబడిగా ఒకే ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యా బోధనను అందించే పరిస్థితి దాపరించింది. 1 నుండి 5వ తరగతి చదవి విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుల ద్వారా సరైన విద్యా బోధన అందండంలేదని వెంటనే ఉపాధ్యాలను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు గతంలో పాఠశాలలను మూసి వేసి తాళం వేసిన సందర్భాలు ఉన్నాయి. అయినా విద్యాశాఖాధికారులకు మాత్రం చీమ కూడా కుట్టినట్లు లేకుండా వ్యవహరిస్తు ఈ సమస్య ఒక్క మా మండలంలోని మాత్రం కాదని రాష్ట్ర వ్యాప్తంగా ఉందని బదులు ఇచ్చారు. ఇందుకు మేమేమి చెయలేమని ప్రభుత్వం ఉపాధ్యాయులని నియమిస్తే పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఏడాదికేడాది పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుదలలో ఉందని ఐదు తరగతులకు విద్యా బోధన చెయడం కష్టంగా మారిందని ఒకే పాధ్యాయులు తమ ఆవేదనాన్ని వ్యక్తం చే స్తున్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ మఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తోలి సంతకం మేగా డిఎస్సీపై పెట్టారని త్వరగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చెయాలని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆదేవిధంగా కొత్తపేట ప్రభుత్వ పాఠశాల పురతన భవనంకావడంతో శిథిలావస్థకు చేరుకుంది. భవనం వర్షం వస్తే కారుతుంది. వంట చెయడానికి వంట గది కూడా లేదు ఆరు బయటనే వంటకాలు చేస్తున్నారు. ఈ సమస్యను వెంటనే విద్యాశాఖాధికారులు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


కొత్తపేట పాఠశాలలో బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు


నెరణికి తాండ ప్రాథమిక పాఠశాల

### ప్రపంచానికి భారతదేశం అందించిన

# అపురూప సంపద యోగా

## - యోగాతోనే ఆరోగ్య భారతం

## - విశ్రాంత కలెక్టర్ నంది వెలుగు ముక్తేశ్వర రావు

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** ప్రపంచంలో అత్యంత విలువైనది ఆరోగ్యమని, అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే యోగకు మించిన మార్గం మరొకటి లేదని, తిరుమల తిరుపతి దేవస్థానములు పూర్వ సంయుక్త కార్యనిర్వహణాధికారి, విశ్రాంత నల్లగొండ జిల్లా కలెక్టర్ నంది వెలుగు ముక్తేశ్వర రావు అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండస్ పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన సామూహిక యోగా కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు అనేక దృష్టాంతాలను వివరించి, గొప్ప లక్ష్యసాధకులు కావాలని ఉద్బోధించారు. విద్యార్థులు చేసిన అనేక యోగ భంగిమలు సంభ్రమాశ్చర్యాలను కలిగించాయి. విద్యార్థులలో సృజనాత్మకతను పెంచుటకు పాఠశాల చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమానికి విద్యాసంస్థల అధినేత కె.వి.రాజశేఖర్ అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో గాయినీ రాజశేఖర్, సిఇఒ విల్సన్ అగస్టన్, ప్రధానోపాధ్యాయిని మీనాక్షి విల్సన్, ప్రిన్సపల్ శ్రీనివాసులు రెడ్డి, కో–ఆర్డినేటర్స్ రమణ, వేణుగోపాల్ రెడ్డి, యోగా మాష్టరు బి.శ్రీనివాసులు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




# యోగాతో ఆరోగ్యకరమైన జీవితం :ఎస్పీ


యోగాసనాలు వేస్తున్న పోలీసు అధికారులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** యోగాతో ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ ఆద్వర్యంలో జిల్లా పోలీసులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడిలో సతమతయ్యే పోలీసులకు మానసిక, శారీరక ధృఢత్వం సాధించడానికి యోగా అవసరమన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటూ కుటుంబాలతో సంతోషంగా గడపాలన్నారు. యోగాతో ఒత్తిళ్లకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యోగా నిపుణులు కూరాన్నా, నాగరాజు, అదనపు ఎస్పీలు నాగరాజు, నాగబాబు, మహిళా పీఎస్ డీఎస్పీ బాబుప్రసాద్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు నాగరాజుయాదవ్, ఇంతియాజ్‌బాష, పవన్‌కుమార్, కిరణ్‌కుమార్‌రెడ్డి, గౌతమి, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్లు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని మూడు అన్న క్యాంటీన్లను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సందర్శించారు. తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను తిరిగి పునః ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఫిరోజ్ తెలిపారు. నంద్యాల ఎమ్మెల్యే, మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు మొదటి దశలో నంద్యాల పట్టణంలోని మూడు చోట్ల పునః ప్రారంభించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. క్యాంటిన్ల వద్ద అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే క్యాబినెట్ సమావేశంలో అన్న క్యాంటిన్లను పునః ప్రారంభంపై ఆమోద ముద్ర రాగానే పనులు ప్రారంభమై అతి త్వరలో అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తెస్తామన్నారు.


అన్న క్యాంటీన్లను పరిశీలిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

### కలసికట్టుగా డ్రైడే ఫ్రైడేను

# అటకెక్కిస్తున్నారు

- నిర్లక్ష్యంలో గ్రామ హెల్త్‌సిబ్బంది
- నాంకేవాస్తేనే డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు
- జిల్లా వైద్యాధికారి దృష్టి పెట్టకపోతే నిర్లక్ష్యం రాజ్యమేలుతుంది


కడమల కాల్వ గ్రామంలో రోడ్డుపై నిలిచిన డ్రైనేజీ నీరు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వాలు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే ప్రోగ్రాం నిర్వహించి గ్రామ హెల్త్ సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం విదిగా చేసింది. కాని బండిఆత్మకూరు మండల లోని పలు గ్రామలలో హెల్త్ సిబ్బంది ఇష్టానుసారంగా నిర్లక్ష్యం దోరణి అవలంబించడం వల్ల డ్రైడే ఫ్రైడే ప్రోగ్రాం నాంకెవాస్తే నిర్వహిస్తున్నట్లు తయారైంది. గ్రామ హెల్త్ సిబ్బంది ఆయా ఊర్లలో ఉన్న నీటి నిల్వలను, డ్రైనేజీ సమస్యలతో పాటు ప్రజలకు వ్యాధులు కలిగించే దుర్వాసన కలిగే ప్రాంతాలను గుర్తించాలి. ఎక్కువ కాలం నీటి నిల్వలు ఉంటే వేస్టు ఆయిల్‌ను వెదజెల్లాలి. ఆ వివరాలను ఏఎన్ఎంలు వెక్టర్ కంట్రోల్ హైజిన్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఏఎన్ఎంలు అప్‌లోడ్ చేసిన ప్రదేశాలను పంచాయతీ కార్యదర్శి పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపి తమ జేఎస్ఎస్ యాప్‌లో పరిష్కరించినట్లు ఫోటోలతో సహా అప్‌లోడ్ చేయాలి కాని గ్రామ హెల్త్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు కలసికట్టుగా డ్రైడే ఫ్రైడేను అటకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. పంచాయతీ కార్యదర్శులు తమ లాగిన్‌లు కూడా హెల్త్ సిబ్బందికి ఇచ్చి నామ్‌కేవాస్తే ఎక్కడంటే అక్కడ ఫోటోలు దిగి అప్‌లోడ్ చేయడం ప్రోగ్రాం నీరుగారిపోతుంది. మండలంలోని కడమలకాల్వ, ఎర్రగుంట్ల, బి.కోడూరు, వెంగలరెడ్డిపేట తదితర గ్రామాలలో డ్రైడే ఫ్రైడే ప్రోగ్రాంలో నిర్లక్ష్యం తాండవిస్తుంది. వైద్యాధికారులతో పాటు జిల్లా వైద్యాధికారి నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోకపోతే గ్రామాలలో సమస్యలు అధికమై అతిసార ప్రబలే అవకాశం ఉంది.